



శ్రీరమణ

శేషుకి పదేళ్ల క్రితం పదిహేడేళ్లు అప్పుడే కొత్తగా కాలేజీలో చేరాడు. ఇప్పుడు భిలాయ్‌లో ఇంజనీరింగ్ సూపర్‌వైజరుగా పని చేస్తున్నాడు...... నెలకు మూడొందలలోపు జీతం అందుకుంటున్నాడు. పారిశ్రామికంగా ఎదుగుతున్న భారత దేశ పురోభివృద్ధి క్రింద వెతికి చూస్తే—దాని పునాదుల్లో చిక్కగానైనా శేషు స్వేద బిందువులు కన్పించక మానవు. క్వార్టర్స్‌లో ఉన్నప్పుడు సిగరెట్ కాలుస్తూ, పరుపు మీద పడుకుని, స్విచ్ ఆన్ చేసుకొనే ఓపికలేక—ఆగిపోయిన సీలింగ్ ఫేన్ వైపు — ఆలోచిస్తూ, తదేకంగా చూస్తూ ఉంటాడు........అది అతని అలవాటు..........

పరమార్థం లేకుండా, అర్థం కాకుండా కళ్ల ముందే సాగి మాయమయ్యే పొగ. సాయంత్రం ఆకాశంమీద అక్షర మాలల్ని చిత్రించే పక్షుల ప్రయాణం. చీకటి వేళ దడగా వెలిగే నక్షత్రాల గుండెల పీడలు. చాలా సంవత్సరాలుగా అతనికి రోజూ కన్పించే దృశ్య కావ్యాలు.

అతనికి తెలియంది, కన్పించని విధి—ఆ విధి చుట్టూ గూడు కట్టుకుని వ్యాపించిన దేవుడు. మరీ అర్థంకానిది, చెయ్యని నేరాలకి ఆయన మనుష్యుల్ని ఎందుకు శిక్షిస్తాడనేదే........

"సదా కన్నీరు కార్చే మనుష్యుల్ని సృష్టిచేసి—వారి కన్నీటికి కారణం తనేనని సిగ్గుపడ్డం కూడా చేతకాని దేవుడు" అని ఎన్నో సార్లు తనలో అనుకున్నాడు........చాలా మందితో అన్నాడు కూడా.

చిన్నప్పుడు చదువుకునే పాఠాల్లో కల్లా తనకి 'తోడేలూ — మేకపిల్లా' కథ ఎంతో బాగుండేది. ప్రతిసారీ అదే చదువుకునేవాడు.......ఊహాలోకాన్ని అనుకుంటే తన జీవితానికీ, మేకపిల్ల బ్రతుక్కూ పెద్ద తేడా ఒక్కటే. తను అందరితో బాధ చెప్పుకోనేందుకు — ఒక్కొక్కసారి స్వగతంగా నరకం అనుభవించడానికే మిగిలి ఉన్నాడు.......

అయితే తోడేలు ఎవరు..........రాధా, అమ్మా, లేక అన్నయ్యా. ఏమో.............రాధని తను ఎవరితో పోలుస్తాడు.

కాలేజీలో వేరే క్లాసులో చదువుతున్న ఓ అమ్మాయి పేరు రాధ అని—పైగా ఆ అమ్మాయే భానుమూర్తి మామయ్య కూతురనీ తెలిసినప్పుడు అతనిలో లేత ఆనందపు వేగం తెచ్చిన ఉరవడి చిన్నదే అయినా మరపురానిది..........సెలవులకు ఇంటికి వెళ్ళినప్పుడు తల్లితో చెబితే "రాధా లేదు, కాకరకాయా లేదు. వాళ్లకీ, మనకూ సంబంధాలు తెగిపోయాయి—పలకరించేవు. నాన్నగారికి తెలిస్తే చంపేస్తారు" అంది తప్ప కారణం చెప్పలేదు. తనూ ఎందుచేతనో అడగలేదు.

ఎప్పుడైనా నాన్నగారి కోపం గురించి ఆలోచిస్తూవుంటే, ఆలోచనల్లో రాధ జొరబడి, అసలు విషయం అడుక్కి పోతుంది. ఇంటి దగ్గర రాధ గురించి ఏకాంతంలో ఆలోచించుకున్న శేషు, రాధతో మాట్లాడే అవకాశం పొందడానికి చాలా రోజులు..........కాదు నెలలు పట్టింది.......దానికి

# ఇది కథ కాదు

25— వ పేజీ తరువాయి

"జరుపుకుంటే ఎగిరి గంతెయ్యమంటావా శేషూ............నువ్వు ఫలానా అని మొదటే చెప్పి వుంటే, ఏం జరిగేదో.......నేనేం చేసేదాన్నో."

"అదే ఇప్పుడు చెయ్యకూడదా రాధా"

"ఇప్పు డెలా కుదురుతుంది.:......మీ అన్నయ్య మొగవాడయ్యుండీ, ఆడదానికోసం తల్లి దండ్రుల్ని వదులుకోనప్పుడు—నేను మా వాళ్లందర్నీ కాదని రావడం భావ్యంగా ఉంటుందా బావా......నువ్వే నై వాడి వంటే ఇంకో విధంగా జరుగునేమో" అప్పటికే రాధ కంఠం రుగ్ధ మవుతోంది.

"నీకు హృదయంలేదు"

"ఉంది......కాని ప్రదర్శించుకుందుకు అవకాశం లేదంతే.....నాకూ ప్రేమించిన వాణ్ణి—నీలాంటి వాణ్ణి పెళ్లాడాలనే ఉంటుంది. వ్యక్తిగా శేషుని నేను ఇప్పటికీ ప్రేమిస్తున్నాను.......కాని నేను అమ్మా, నాన్న చాటు రాధనై పోయాను. వాళ్లు తెచ్చిన సంబంధాన్ని చేసుకోవాల్సిన బాధ్యత నా మీద లేదా బావా."

"నువ్వు వ్యర్థ త్యాగం చేస్తున్నావు రాధా...... మా అన్నయ్య సీతాదినకు చేసిన అన్యాయానికి నువ్వు నాశనమై, నేను నాశన మవడం అవివేకం...."

"లేదు.....వాకిట్లో ఓ దీపం అంటూ వెలుగుతూంటే తద్వారా నాలుగు ప్రమిదలు వెలిగించవచ్చు.........ఏ ఆసరా లేకుండా వెలుగు కోసం చీకట్లో మంచుని కేక లెయ్యడం లాంటిది ఈ మన ప్రయత్నం..........అసలే ఇంట్లో ఇప్పటికే అల జడిగా ఉంది........అలాంటప్పుడు వున్న ఆ వెలుతురు కూడా నన్ను మింగెయ్యమంటావా......వద్దు శేషూ.........విధి కొందరికి గారడీ ఆటలు చూపించి యదార్థమని భ్రమింప జేస్తుందిట. ఆ మనుష్యులే గత జన్మలో పాపం చేసుకున్న వాళ్లు...... వాళ్లు మనమే అయ్యుంటాం......"

"రాధా"

"నువ్వేం బాధ పడకు బావా........దేవుడు తప్ప మనకి మనం అన్యాయం చేసుకోలేదు......ఆఖరిసారిగా చెప్తున్నాను. నేను ఇష్టంలేక నిన్ను కాదనడం లేదు ........ ఆడదాన్ని మూలంగా — చదువుకున్న మూలగా నిన్ను త్యాగం చేసుకుంటున్నాను....."

"అలా అనకు రాధా........వాళ్లకి మన మీద కక్ష ఉండదు.........వెళ్ళి రిజిష్టర్ మేరేజి చేసుకుందాం. కొంత కాలానికి మనల్ని వాళ్లు తప్పకుండా ఆశీర్వదిస్తారు......"

"ఆ............"

"నిజం రాధా.........మనం అప్పుడు ఆశ్చర్యపోతాం........అంతేగాని అమాయకంగా ఏమిటిది."

రాధ మాట్లాడలేదు.......శేషే మాట్లాడుతూన్నాడు. చాలా సేపు............

* * *

ఏమీ తోచనప్పుడు—తీరికగా ఉన్న సమయాల్లో రాధకు "శేషు" గుర్తుకు వస్తూంటాడు. అమె ఏ విషయమూ భర్త దగ్గర దాచుకోలేదు...... సుధాకరం అటువంటి మనిషి......శేషు సంగతి కూడా భర్తకు చెప్పేటంత, ధైర్యం—చనువూ రాధకు ఇచ్చాడు అతను. అతనికీ తోచనప్పుడు అంటూంటాడు.

"కథల్లో అయితే మీరు పెళ్ళి చేసుకునే వారే" అని.......

"ఇదేం కథ కాదు........కథలో కూడా మా బావ కింత అన్యాయం జరగదేమో......."

"కారణం నువ్వేగా."

"నేనో కాదో దేవుడికి తెలియాలి......మా అన్నయ్య కూడా ఢిల్లీలోనే ఉన్నారుగా—మనం వెడదాం—మనం చెబితే అతను, తప్పకుండా పెళ్ళి చేసుకుంటాడు......"

"ఇంకా నయం—నువ్వే ఓ పెళ్ళి కూతుర్ని తీసుకువెళ్ళి మెడకు కడతా ననలేదు!!"

"మరేం చేద్దాం......అందరి మాటా వినకుండా బ్రహ్మచారిగానే ఉండి పోతూంటే."

"రాధా.......నువ్వు మీ బావను కాదని జీవితంతో రాజీ అవడం ఎంత స్వాభావికంగా ఉందో—అతను బ్రహ్మచారిగా ఉండిపోవడం అంతే స్వభావసిద్ధంగా జరిగింది......నీకు తెలియదేమో—ఆడది జీవితాన్ని బరువు చేసుకోదు.......అందుకే మగవాడు కాదన్నా, తను కాదన్నా—ఎవర్నో ఒకర్ని పెళ్ళి చేసుకున్న స్త్రీలు కన్పిస్తారుకాని, బ్రహ్మచారిణులు కన్పించరు ఈ దేశంలో.

కాని మగవాడు ఎప్పుడూ బ్రతుకులో లోతుగా ప్రయాణం చేస్తాడు.......ఒక్కొక్కసారి ఆ బ్రతుకునే పద్మవ్యూహం చేసుకుంటాడు......అందుకే మీ బావలాంటివాళ్లు బ్రహ్మచారులుగా ఉండిపోవడం సహజంగా జరుగుతూ ఉంటుంది..."

ఇంకా చెప్పాడు సుధాకరం భార్య రాధతో—చెప్తాడు కూడాను. ఓదార్చడం సహజం కనుక—అతని బాధ్యత కూడా కనుక.

★


కాశ్మీర్ బొకె టాల్క్‌తో గంటలుతరబడి సువాసనగా తాజాగావుండండి



అత్యద్భుతమైన, నాణ్యమైన కాశ్మీర్ బొకె కాస్మెటిక్స్ ఒక సౌందర్య టాల్క్....ఒక బేబీ పౌడరు

పూల గుచ్ఛంలోనికి ప్రవేశించినట్టుగా వుంటుంది. కాశ్మీర్ బొకె టాల్క్ చిక్కటి దట్టని. పూలరేకు వంటి మెత్తదనాన్ని అనుభవిస్తే. శోభలు అంతా రానుకొనండి. నవ వసంతపు ఘుమఘుమలతో తొణికిసలాడుతారు



శిశువును సంతోషంగా సౌఖ్యంగా వుంచండి: కాశ్మీర్ బొకె ప్రతియెతర ప్రత్యేక బేబీ పౌడరు వలె మెత్తగా మన్నికంగా వుంటుంది మీ ఇద్దరూ ఉపయోగించగల ఒకే పౌడరు అందుబాటులో వుండటం ఎంత వీలు!




కాశ్మీర్ బొకె

పురుషులు వాంఛించే సువాసనగల టాల్కం పౌడరు!

కాల్గేట్‌వారి ఒక నాణ్యమైన తయారు

CB.G. 20 TEL